ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డిపై బదిలీ వేటు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేయాలంటూ మంగళవారం ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను అనుసరించి ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డిపై బదిలీ వేటు వేసింది. ఎన్నికల విధులకు సంబంధం లేని ప్రాంతాల్లో పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇటీవల టిడిపి నాయకులు ఎస్‌పి వ్యవహార శైలిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన ఎన్నికల సంఘం ఈ మేరకు చర్యలు తీసుకుందని భావిస్తున్నారు.

ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

వలంటీర్ల అత్యుత్సాహం..!

పింఛన్ల వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. అధికార వైసిపి నేతలు దీనిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి సిద్ధమైంది. వలంటీర్ల ద్వార పింఛన్ల పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. వైసిపి నేతలు వలంటీర్ల నుంచి బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాపితంగా వైసిపి నేతల ఆధ్వర్యంలో రాజీనామాలు చేసి, వైసిపికి పనిచేస్తామని ప్రకటిస్తున్నారు. టిడిపి నేతలు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు ఇవ్వాలంటూ జిల్లా వ్యాపితంగా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు..

- ఉద్యోగాలకు రాజీనామా
- వైసిపి నేతల ఒత్తిళ్లు
- పార్టీకి పనిచేస్తామని ప్రకటనలు
- పింఛన్లు రాజకీయ దుమారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది

రాజకీయ నేతలు ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకుంటారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అదేశాలతో వలంటీర్ల ద్వార ప్రతినెలా ఇంటికి పంపిణీ చేసే పింఛన్ల నిలుపుదల చేశారు. నేటి నుంచి సచివాలయాల్లో పింఛన్లు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓ వేళ రాలేకపోతే ఇంటికి వెళ్లి పింఛన్ ఇస్తారు. నగదు చెల్లిస్తారు.ఒకటి రెండ్రోజులు ఆలస్యమవుతుంది. దీనిని అధికారపార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. కొందరు వలంటీర్లు, వారి భర్తలు, బంధువులు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు పింఛన్ రాకుండా చేశారని, ఆయనను గెలిపిస్తే రేపు ఇదే పరిస్థితి వస్తుందని, జగన్‌ను గెలిపించుకోవాలంటూ ప్రచారం మొదలు పెట్టారు. ఇది రాజకీయంగా ప్రభావం చూపుతుండడంతో టిడిపి నేతలు దీనిని ధీటుగా ఎదుర్కొవడానికి సిద్ధమయ్యారు. పింఛన్లు ఇంటికి తీసుకెళ్లి ఇవ్వాలంటూ జిల్లా వ్యాపితంగా మంగళవారం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. తొలి నుంచి వలంటీర్లు వైసిపి కార్యకర్తలేనని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ఇటీవల వలంటీర్లు మన కార్యకర్తలేనని, వారు ఎన్నికల్లో ఓట్లు వేయిస్తారని చెప్పిన విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల్లో నేతలు చెప్పిన తన కార్యకర్తలకే వలంటీర్ల పోస్టులు ఇచ్చారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పుపడుతూ జిల్లా వ్యాపితంగా వైసిపి నేతలు వలంటీర్లను రాజీనామా చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరంతోపాటు, మరికొన్ని చోట్ల రాజీనామా పత్రాలను అధికారులకు సమర్పించారు. నగరంలో కొందరు కార్పొరేటర్లు, నేతలు తమ ప్రాంతాల్లో పనిచేసే వలంటీర్ల నుంచి రాజీనామా చేయించి అధికారులకు పంపుతున్నారు. ఇప్పటి వరకు వలంటీర్లు ప్రభుత్వానికి సంబందించిన వ్యక్తులకు భావిస్తుండగా, వైసిపి నేతలు తమ కార్యకర్తలు అనేలా వ్యవహరిస్తున్నారు. కొందరు వలంటీర్లు రాజీనామా చేయడానికి సిద్ధపడడం లేదు. ఫించన్లు అంశం టిడిపి, వైసిపిలకు కీలకంగా మారింది. సుమారు 3.19 లక్షల మంది పింఛన్లు తీసుకుంటుండడంతో ఈ ఓటర్లు ప్రాధాన్యత ఏర్పడింది. ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యల్లో పింఛన్ దారులు ఉండడంతో వీరి మద్దతు కోసం అదికారపార్టీ తహతహ లాడుతోంది. మరోవైపు వలంటీర్ల ద్వార ఒత్తిడి తెస్తుంది. ఈ వివాదంలో ఎక్కడ దెబ్బతింటామోనని ఆయోమయంలో టిడిపి నేతలున్నారు. అందుకే పింఛన్ వెంటనే పంపిణీ చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఏం జరుగుఉతుందో చూడాలి. నేటి నుంచి పింఛన్ల పంపిణీ చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు.

పింఛన్ వెంటనే పంపిణి చేయాలని అధికారులకు టిడిపి నేతల వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

నెల్లూరు నగరంలో వాలంటీర్లు రాజీనామా చేసి, వైసిపికి పనిచేస్తామని చెబుతోన్న దృశ్యం

కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు..!

మూడో కూటమి సమాయత్తం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలా ప్రకటించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను నెల్లూరు నగరాన్ని మిత్రపక్షాలకు కేటాయించారు. కావలి నియోజకవర్గం మినహా ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, వికెసి, జైభారత్‌పార్టీ,ఆఫ్ పార్టీలు (ఇండియా కూటమి) మూడో శక్తిగా పోటీలోకి దిగనుంది. అందులో భాగంగానే కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటైన నెల్లూరు జిల్లాలో రాష్ట్ర విభజన తరువాత ఢీలా పడింది. కాంగ్రెస్ నేతలంతా వైసిపిలో చేరారు. చేవూరు దేవకుమార్‌రెడ్డి వంటి సీనియర్ నేతలు, పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు.

ఇండియా కూటమి తరపున మూడో ప్రత్యామ్నయంగా రంగంలోకి దిగిన కాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఉదయగిరి నుంచి యువకుడు కలిగిరి మండలానికి చెందిన వ్యాపారవేత్త డాక్టర్ సోము అనిల్‌కుమార్‌రెడ్డిని ఆపార్టీ ఉదయగిరి అభ్యర్థిగా ప్రకటించింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ తాను పోటీచేస్తానని, తన నియోజకవర్గానికి సేవచేస్తానని ప్రకటించడంతో ఆయనకు టికెట్ ఇచ్చినట్లు తెలిసింది. స్థానికులు కావడంతో త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది. ఆత్మకూరు నుంచి సీనియర్ కాంగ్రెస్ నేత చేవూరు శ్రీధర్‌రెడ్డికి కేటాయించారు. ఇక్కడ పార్టీ ఖాళీ అయిపోయినప్పటికీ గత ఎన్నికలోనూ ఆత్మకూరు నుంచి పోటీ చేశారు. మళ్లీ ఆయనకు పార్టీ అవకాశం ఇచ్చింది. స్థానికులు కావడంతో పోటీలో ఉంటే అవకాశాలున్నాయి. కోవూరు నుంచి ఎన్.మోహన్, సర్వేపల్లి నుంచి పోలా చంద్రశేఖర్, నెల్లూరు రూరల్ నుంచి ఎస్‌కె ఫయాజ్, కందుకూరు నుంచి గౌస్‌మొహిద్దీన్ పేరును ఖరారు చేశారు. కొందరు పాత వ్యక్తులు, మరి కొందరికి కొత్తగా టికెట్ దక్కింది. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి నెల్లూరు ఎంపి అభ్యర్థిగా రంగంలో దిగనున్నట్లు తెలిసింది. రెండో జాబితాలో ఆయన పేరు ప్రకటిస్తారని తెలుస్తోంది. ఇండియా కూటమి అభ్యర్థులు ప్రకటన జరగడంతో మూడో ప్రత్యామ్నయంగా రంగంలోకి దిగడానికి సిద్ధపడుతున్నారు.

అనిల్‌కుమార్‌రెడ్డి (ఉదయగిరి)

చేవూరు శ్రీధర్‌రెడ్డి (ఆత్మకూరు)

ఫయాజ్ (నెల్లూరు రూరల్)

ఎన్ మోహన్, (కోవూరు)

పోలా చంద్రశేఖర్, (సర్వేపల్లి)

ఎస్‌డి గౌస్ మొహిద్దీన్ (కందుకూరు)

మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి.మౌలిక సదు పాయాల కల్పన పై ప్రభు త్వం దష్టి సారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం నగర నియోజక వర్గం పరిధిలోని 54 వ డివిజన్ భగ త్ సింగ్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయిం చిందన్నారు. ఈ ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఆ ప్రాంతంలో కొంత మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటికి పూర్తి కాలేదన్నారు. ఇంటి పన్ను వసూళ్ల ఆయా ఇళ్ల నెంబర్ల పేరుతో ప్రభుత్వం వసూలు చేస్తుందే కానీ ఇంటి యజమాని పేరుతో వసూలు చేయడం లేదన్నారు. తక్షణమే ఇంటి యజమాని పేరుతో రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయాలని, ఇంటి పన్ను వసూలుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం నగర నాయకులు జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మౌళిక సదుపాయాల సాధన కోసం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో వరదలు సంభవించిన సమయంలో రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని నేటి వరకు మరమ్మతులు చేయకపోయడం దారుణమన్నారు. పెన్నా నదికి రివెట్‌మెంట్ నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. అటువంటి పార్టీకి మద్దతు ఇస్తున్న టిడిపి వైసిపి జనసేన పార్టీలకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాల న్నారు.రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గానికి పోటీ చేయనున్న సిపిఎం అభ్యర్థికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించా లంటూ పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు, ఆ డివిజన్ శాఖ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సిపిఎం సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తప్పవని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి శ్రీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దష్ట్యా మార్చి 18 నుంచి ప్రభుత్వం ఒంటి పూట బడులను నిర్వహిస్తుందన్నారు. పలు ప్రయివేటు పాఠశాలల వారు రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నా యన్నారు. నిబం ధనలకు విరుద్ధంగా ఎవరూ కూడా పాఠశాలలను రెండు పూటలా నిర్వహించకూడదన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా తల్లిదండ్రులు మీ యొక్క పిల్లలను(విద్యార్థులను) ప్రైవేటు పాఠశాలలకు ఒంటి పూట మాత్రమే పంపించాలని ఆయన విన్నవించారు. డివిజన్ పరిధిలో ఏ ప్రయివేటు పాఠశాలనైనా రెండు పూటలా నిర్వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆయా మండల విద్యాశాఖాధికారులను డివైఇఒ ఆదేశించారు.



శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖాధికారి

మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దీన్

ఇండియా కూటమిని ఆదరించండి : కాంగ్రెస్

ప్రజాశక్తి-కందుకూరు : రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమిని ఆదరించే క్రమంలో కందుకూరులో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన కందు కూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ముస్లిములకు కందుకూరులో అసెంబ్లీ టికెట్ కేటాయించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన షర్మిలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఐదు మండలాల్లో వినూత్నంగా ప్రచార కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కార్యక్రమంలో కందుకూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ భాష, గుడ్లూరు మండలపార్టీ అధ్యక్షుడు పి. శ్రీనివాసరాజు ఉన్నారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక 15 డివిజన్ పరిధిలో ఆ ప్రాంత సిపిఎం శాఖా సభ్యులు ఓటరు జాబితా పరిశీలన నిర్వహించారు. మంగళవారం బాలాజీ నగర్ 15వ డివిజన్లో 228, 233 నెంబర్ పోలింగ్ కేంద్రాల కన్వీనర్లు, రామకష్ణ, రమణారెడ్డి, లు బసవయ్య వీధి, ఆంధ్ర బ్యాంకు వీధి, సచివాలయం వీధి, ఈ ఏరియాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించారు.నగర నియోజకవర్గానికి సిపిఎం పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఆ అభ్యర్థిని కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇళ్ల వద్దే పింఛన్లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు ఇంటివద్దకే వెళ్లి పింఛన్ అందించాలని మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ పేర్కొన్నారు. మండల టిడిపి నేతల ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేవారు. నాయకులు ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. సాధు చెన్నకేశవులు తానికొండ కొండయ్య పార్లపల్లి చిరంజీవి నరసింహం రాజన్న పాల్గొన్నారు.

'ప్రజాగళం' సభలు విజయవంతం : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం సభలకు స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలను చూసి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకొని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో విమర్శించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న “మేము సిద్ధం” సభలకు జనాలు మొహం చాటేస్తున్నారన్నారు.

గోచిపాతల మోషే

477 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని చేవూరులో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహిం చారు. గ్రామానికి చెందిన 477 మందికి వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. ఆ ముగ్గురు రోగులకి ప్రత్యేక వైద్య పరీక్షల కోసం జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయడం జరిగింది 52 మందికి కంటి అద్దాలు ఇచ్చేందుకు వైద్యాధి కారులు నిర్ణయించారు డాక్టర్ అనూష ప్రియాంక డాక్టర్ భార్గవ ఏఎన్ఎంలు వై చేసే ఇబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణకు గైర్హాజరైతే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ హెచ్చరించారు. నగర పాలక సంస్థ ఆవరణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మే 13న ఎన్నికల పోలింగ్ జరగనున్న దష్ట్యా, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అని ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. తొలుత మాన్ పవర్ మేనేజ్మెంట్, పోలింగ్ అధికారులకు శిక్షణ, పోస్టల్ బ్యాలెట్స్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, వాహనాల తనిఖీలు-సీజింగ్, స్వీప్ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

సమర్థవంతంగా పోలింగ్ విధులు

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులు కేటాయిం చబడిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నూరు శాతం ఎన్నికల శిక్షణకు హాజరుకావాలని, శిక్షణకు హాజరు కాని సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొనేందుకు అనర్హులని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవరైతే ఎన్నికల శిక్షణకు గైర్హాజరవుతారో వారిపై పోలీస్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కీలకం

ఎన్నికల ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్ చాలా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగికి ఫారం 12 అందించి, సంతకం చేసిన తర్వాత తిరిగి ఫారం 12 ను ఆర్వోలు సేకరించాలన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట నిఘా

సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆర్వో, డి.ఎస్.పి సమన్వయంతో ముందుగా గుర్తించాలని కలెక్టర్ అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

స్వీప్ కార్యక్రమాలు వేగవంతం

జిల్లాలో స్వీప్ (ఓటర్లను చైతన్యపరిచే) కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విభిన్న ప్రతిభవంతులు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ట్రై సైకిల్స్ ని ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు చెప్పారు. నెల్లూరు, కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు రూరల్, కావలి అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, విద్యాధరి, ప్రేమ్ కుమార్, మధులత, మలోల, శీనా నాయక్ , ఏఎస్‌పి సిహెచ్ సౌజన్య, డిఆర్‌ఓ లవన్న, నోడల్ అధికారులు సాలెం రాజు, బాపిరెడ్డి, శ్రీనివాసులు, వెంకట్రావు, సదారావు, రామారావు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

'టిఆర్ఆర్' కళాశాలలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసీస్‌మెంట్ యాప్‌ను కళాశాల ఉన్నత విద్యాశాఖ కమిషనర్, డాక్టర్ పోలా భాస్కర్ టెస్ట్ రన్ చేయించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలకు విచ్చేసిన పోలా భాస్కర్ అనేక అంశాలలో కళాశాలలోని అభివృద్ధిపై ప్రశంసలు గుప్పించారు. హరితవనం, అజోలా పాండ్, వర్మీ కంపోస్ట్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ తరపున వేస్ట్ పేపర్లతో కళాత్మకంగా తయారు చేయబడిన హస్త కళాఖండాలను, అవి తయారు చేసిన విద్యార్థుల ప్రతిభా పాటవాలను,వారికి శిక్షణ ఇచ్చిన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో- ఆర్డినేటర్ షేక్ షానాజ్ బేగం ను ప్రశంసించారు. కళాశాలలోని తోటల పెంపకానికి అదనంగా అవసరమైన బోర్ వెల్ ను, స్ప్రింక్లర్స్ , డ్రిప్ సిస్టంను ప్రధానం చేసిన పూర్వ విద్యార్థి శంకర్ ప్రసాద్ చేతుల మీదుగానే వాటిని కమిషనర్ పోలా భాస్కర్ సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. నిర్వహించబడిన సమావేశంలో అసెస్మెంట్ యాప్ యొక్క ఆవశ్యకత, విధి విధానాలను గూర్చి కమిషనర్ పోలా భాస్కర్ వివరించారు. ఎజిఒ డాక్టర్ తులసి ,డాక్టర్ ఏ. కవిత , ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ, టి.ఆర్.ఆర్ కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పోలా భాస్కర్

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదో సచివాలయం 9వ వార్డు కోట రెడ్డి నగర్‌లో మంగళవారం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు. బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ వైసిపి నేతలు గణేశం గంగిరెడ్డి, వల్లూరి కోటేశ్వర రావు, చింతలపూడి సురేష్ కొచ్చర్ల చిరంజీవి చుండి ఈశ్వరరావు ద్రోణాదుల మణి బాబు ద్రోణాదుల మాలాద్రి చింతలపూడి సుధాకర్ కొచ్చర్ల వివేక్ కొణిజేటి శ్రీనివాసరావు, కొచ్చర్ల ఉమామహేశ్వరరావు,గళ్ళా వెంకటేశ్వర్లు, చనమాల కోటేశ్వరరావు, చీమకుర్తి కష్ణారెడ్డి, రేణమాల అయ్యన్న డిసిహెచ్ మాలకొండయ్య, గేరా జైపాల్,షేక్ మస్తాన్వలి, షేక్ రహీం , నగళ్ళ నారయ్య, అమ్మనబోయిన మాధవరావు,రేణమాల మహేష్, షేక్ హమీద్, తలపనేని గోపి జిల్లెలమూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 32 వవార్డు విజయనగర్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు మంగళవారం టిడిపిలో చేరారు.ఏకాంబరం అంజయ్య, దారం సిద్దయ్య, పంది యానాది నాయుడు, శెట్టి వేణుగోపాల్, మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన మద్దతుతో వీరంతా పార్టీ కార్యాలయానికి రాగా నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, 32వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, కందుకూరు మండల జనసేన అధ్యక్షుడు గోకరాజు మదన్ కుమార్, ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు కొణిదల సిద్దయ్య, జనసేన నాయకులు శిగా తిరుపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల రవికుమార్, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, పోకూరి రాంబాబు, ఓరుగంటి రామ్మూర్తి, కొమర రమణయ్య, గోకరాజు మాధవరావు, మేడా మల్లికార్జున ఉన్నారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ రాష్ట్రంలో రావడం తథ్యమని, అందులో ముఖ్యంగా నెల్లూరు పార్లమెంట్ వైసిపికి ఆత్మకూరు కంచుకోటగా ఉందని, ఎంపి అభ్యర్థి, రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన వైసిపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డితో ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి కేడర్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత సంగం నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి భారీ బైక్ ర్యాలీగా ఆత్మకూరులోని హనుమాన్ జంక్షన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా శ్రీధర్ గార్డెన్స్‌కు చేరుకున్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌తోనూ, ఎన్‌డిఎతోనూ, థర్డ్‌ఫ్రంట్, కమ్యూనిస్టులతోనూ ప్రతి ఒక్కరితో పొత్తు పెట్టుకున్న పార్టీ టిడిపి అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఎల్లాగైనా కూడా అధికారంలోకి రావాలని బిజెపి, జనసేన, పార్టీలతో కూటమిగా ఏర్పడి వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు కలలు కంటున్నాడని తెలిపారు. అది కలగానే మిగిలిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. తాను వైఎస్ కుటుంబం వెంట గత 42 సంవత్సరాలుగా ఉన్నానని, పలు కేసుల్లో ఏ2గా ఉన్న మాట నిజమేనని, అయితే పలు కేసుల్లో ఏ1గా ఉన్న చంద్రబాబు తనను వేలెత్తి చూపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొంత మంది వచ్చి పార్టీలో చేరుతారని, వారికి ఉన్నతస్థాయి లభించినప్పుడు పార్టీలో చాలా కాలం నుండి కష్టపడుతున్న వారికి కొంచెం బాధ కలుగుతుందని తెలిపారు. ఇలాంటివి వచ్చే మన ప్రభుత్వంలో జరగకుండా జగనన్న తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ కె.శ్రావణ్ కుమార్, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎ వి రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్, చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి షీల్డ పార్వతమ్మ, ఎఎస్‌పేట ఎంపిపి బోయిళ్ల పద్మజా రెడ్డి, పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని టిజిఎన్ ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఐబిట్టి చక్రధర్‌రెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి సైనిక్ పాఠశాల, నవోదయకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఐబిట్టి లక్ష్మీవసన్న మంగళవారం తెలిపారు. ఐబిట్టి హర్షవర్ధన్ రెడ్డికి 300 మార్కులు గాను 252 మార్కులు ఆల్ ఇండియా ర్యాంక్ 5452 ర్యాంకు సాధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐబిట్టి హర్షవర్ధన్ రెడ్డిని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల వ్యాప్తంగా బుధవారం నుంచి 6వ తేదీ వరకు సచివాలయాలలో పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు మంగళవారం ఎంపిడిఒ తాజ్ మస్రూర్ తెలిపారు. బుధవారం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పెన్షన్ పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. గురువారం నుంచి ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పంపిణీ చేస్తారని తెలిపారు. దివ్యాంగులకు, మంచంలో ఉండే వృద్ధులకు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు ఇంటికి వచ్చి పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. సచివాలయాల్లో పెన్షన్ లబ్ధిదారులకు వడదెబ్బ గురికాకుండా షామియానాలు, ఆశ, ఎఎన్ఎం, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

ఎంఎల్ఏకు స్వాగతం

ప్రజాశక్తి-సంగం : ఆత్మకూరులో జరిగే నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఆత్మీయ సమావేశానికి వెళ్తున్న నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి ఎంపి విజయ సాయి రెడ్డి, ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డికి సంగం గురుకుల పాఠశాల సమీపంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద ఎంపి, ఎంఎల్ఏలను భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం వారు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

సమ్మెటివ్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థులను సమ్మేటివ్-2 పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శకనాలపల్లి పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి 6వ తేదీ నుండి జరగబోయే సమ్మేటివ్-2 పరీక్షలకు విద్యార్థులు అందరూ బాగా చదువుకొని సంసిద్ధంగా ఉండాలన్నారు. అందరూ పరీక్షలకు బాగా చదివి మంచి మార్కులు వచ్చే విధంగా బాగా రాయాలన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థులను మన సొంత బిడ్డలుగా భావించి రుచి శుచి కరంగా ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం తయారు చేయలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యా యులకు తెలిపారు. పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి రత్నం, ఉపాధ్యాయులు నరసింహులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం, చెంచుగానిపాలెం గ్రామానికి చెందిన సూరగాని లలిత (31) ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కావలి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సూరగాని లలిత భర్త వెంకట కృష్ణయ్యలకు సుమారు 16 సంవత్సరాల కిందట వివాహమైనట్లు, లలిత భర్త వెంకట కృష్ణయ్య వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నట్లు, వారికి ఇద్దరు మగపిల్లలు సంతానమైనట్లు, చందు (14), ధీరజ్ (1), లలిత, ఆమె భర్త అన్యోన్యంగా ఉంటున్నట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో లలితమ్మ భర్త ఇంటి బయట పడుకునీ ఉండి, సుమారు రెండున్నర గంటల సమయంలో తలుపుతీయగా లోపల గడిపెట్టి ఉన్నట్లు, లలితమ్మ భర్త తలుపులు పగలగొట్టి చూడగా, లలితమ్మ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఉన్నట్లు లలిత భర్త కత్తితో చీరను కోసి కిందకి దించి ఆమె తల్లిదండ్రులకు చెప్పినట్లు తెలిపారు. లలిత అమ్మ, బంధువులు వచ్చి కావలి గవర్నమెంట్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్లినట్లు, డ్యూటీ డాక్టర్ పరిశీలించి చనిపోయినట్లుగా నిర్ధారించి చెప్పినట్లు తదుపరి చర్య నిమిత్తం కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి రిపోర్ట్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని నల్లరాజుపాలెం, లక్కరాజు పల్లి, రేవూరు ప్రాథమిక పాఠశాల, కొత్తపల్లి ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఇఒ-1 బాలకృష్ణారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సిలబస్, వర్క్‌బుక్, పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు బోధనపై ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయపాలనలో మార్పు

ప్రజాశక్తి అనంతసాగరం : అనంతసాగరం, మర్రిపాడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సమయపాలనలో మార్పులు చేసినట్లు సిడిపిఒ పద్మావతి మంగళవారం తెలిపారు. ఏప్రిల్ 4నుండి మే 31 వరకు ఒక్కపూట మాత్రమే అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. జూన్ 1వ తేదీ నుంచి యథావిధిగా అంగన్‌వాడీ కేంద్రాలు రెండు పూట్ల ఉంటాయని ఆమె తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని వెలసియున్న శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వైఖానస భగవత్ శాస్త్ర రీత్యా స్వస్థ చంద్రమాన శోభకృత్ నామ సంవత్సర పాల్గొని బహుళ సప్తమి ఏప్రిల్ 1వ తేదీ సోమవారం నుండి 4వ తేదీ గురువారం వరకు త్రయాహినిక దీక్షగా శ్రీ పద్మావతి గోదాసమేత వెంకటేశ్వరస్వామి వార్లకు అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేకం మహోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మాజీ ఎంఎల్‌సి, మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యాగశాలలో కలిసే స్థాపన, కుంభఆరాధన, ఉత్త హోమం, విశేష హోమాలు నిత్య పూర్ణాహుతి, నిత్య పూర్ణాహుతి, హారతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇంటివద్దకే పెన్షన్ అందజేయాలి

ఉదయగిరి ఎంపిడిఒకు వినతి అందజేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌ను లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం వింజమూరు ఎంపిడిఒ కిరణ్ కుమార్‌కు, మండల నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు ఇతర పింఛను లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీపై వైసిపి ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసమే దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తోందని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది వలంటీర్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా యథేచ్ఛగా కోడ్‌ను ఉల్లంఘించి వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఓట్లను ప్రలోభాలకు గురి చేస్తున్నార న్నారు. ఈ నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. మరోవైపు వృద్ధులకు ఇవ్వాల్సిన పింఛన్ల సొమ్మును వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బినామీలకు దోచిపెట్టి ఖజానా ఖాళీ చేసిందని, దాన్ని కప్పి పుచ్చుకునేందుకు తెలుగుదేశం పార్టీపై బురద చల్లుతోందని సుమారు 1.65లక్షల మంది సచివాలయం సిబ్బంది 60లక్షల మంది పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించటం పెద్ద కష్టం కాదని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం సచివాలయాల్లోని పెన్షన్లు పంపిణీకి ఆదేశాలు ఇచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వం స్వార్థ రాజకీయం వల్ల మండుటెండల్లో వయోవృద్ధులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కనుక సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శి సేవలు వినియోగించుకుని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే యుద్ధ ప్రాతిపదికను పింఛన్లను అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు యాదవ్, జనసేన జోన్ కన్వీనర్ పొట్టి వెంకటేశ్వర్లు, చేజర్ల సుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గూడ నరసారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఇంటి వద్దనే పెన్షన్ అందజేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కావలి ఎంపిడిఒకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, అదనపు సిబ్బందిని ఉపయోగించి ప్రతిఒక్కరికీ వెంటనే పెన్షన్ అందజేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి, పెన్షన్‌లు అందజేయకుండా ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీపై నెట్టి, టిడిపి అడ్డుకుంటుందని చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రతి ఒక్కరికీ వీలైనంత త్వరగా పెన్షన్ అందజేసి వారిని ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులున్నారు.

ఆత్మకూరులో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పింఛన్లను సచివాలయ పురపాలక ఉద్యోగులతో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో టిడిపి కార్యాలయంలో టిడిపి పట్టణ కన్వీనర్ తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎనిమిది సచివాలయాల పరిధిలో 72మంది సిబ్బంది ఉన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది దాదాపు 100మంది ఉన్నారన్నారు. పట్టణంలో 3300 పెన్షన్లు ఉన్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికి 20 పింఛన్లు చొప్పున వాటిని పంపిణీ వారు చేయొచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, తెలుగు యువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తోడేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

'చేవూరు' ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేవూరు శ్రీధర్ రెడ్డి పేరును మంగళవారం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చేవూరు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అందరితో కలిసిమెలిసి ఉంటూ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు చేవూరు శ్రీధర్ రెడ్డి అని ఆత్మకూరు అభ్యర్థిగా ఆయనను ప్రకటించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యుడు ఎఎస్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రహమతుల్లా, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి చేవూరు దేవకుమార్ రెడ్డి, ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రవేశపరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని తిక్కవరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు కొప్పోలు.కెల్విన్, బోయపాటి.నాగ వర్షిత్ నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి జవహర్ నవోదయ విద్యాలయం, కృష్ణాపురంలో సీట్లు సంపాదించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలియజేశారు. సందర్భంగా ప్రతిభ కనపరిచి నవోదయకు ఎంపికైన విద్యార్థులను మర్రిపాడు మండల విద్యాశాఖాధికారులు నజీర్ భాషా, ధనలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, శారద, నాని బీబీ, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

కెల్విన్

నాగవర్షిత్

ఉచిత విద్యుత్ సరఫరా చేస్తా..

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీనివాసభాస్కర్

తనకు ఓటు వేసి గెలిపిస్తే కావలి ప్రాంత ప్రజలకు ప్రతి ఇంటికి ఉచిత హరిత విద్యుత్‌ను సరఫరా చేస్తానని జై భారత్ నేషనల్ పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి ముప్పసాని నరేంద్రని ఆశీర్వదించాలని ఆయన మద్దతుదారుడు ప్రముఖ శాస్త్రవేత్త చాగంటి శ్రీనివాసభాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీనివాస భాస్కర్ చాగంటి మాట్లాడుతూ గత 77సంవత్సరాల కాలంలో కనివిని ఎరుగని యావత్ ప్రపంచం మొత్తం నివ్వెరపోయేలా ఒక నూతన వినూత్న విధానం లైవిల్ అను పద్ధతి ద్వారా పల్స్ బెస్ట్ టెక్నాలజీతో స్టాండ్ ఎలోన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ద్వారా నాణ్యమైన కరెంటు ఉత్పత్తి చేసే ఒక మెకానికల్ బ్యాటరీ ప్రక్రియను కనుగొని తయారుచేసి యావత్ మానవాళికి అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియకు సంబంధించిన పేటెంట్ హక్కులు కాపీ రైట్స్ హక్కులు భారత ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిందన్నారు. 30 సెకండ్ల ఇన్‌పుట్ విద్యుత్‌ను ఉపయోగించి 60 నిమిషాలు ఎటువంటి ఆటంకం లేకుండా మెగా వాట్ (1000 యూనిట్లు) హరిత విద్యుత్తును ఉచితంగా ఉత్పత్తి చేయగలమని ఒక రోజులో 24 మెగావాట్ల 24000 యూనిట్లను ఉచితంగా ఉత్పత్తి అవుతుందని, నెలసరి 7.20.000 నిరంతరాయంగా ఉత్పత్తి అవుతుందని, అంటే 1000 ఇండ్లకు సుమారు 720 యూనిట్లు ప్రతి ఇంటికి ఉచితంగా ఉత్పత్తి చేర్చొచ్చన్నారు. ఉచిత హరిత విద్యుత్ ఎలా సాధ్యమో వాటి అంశాలను అనుభవాలను పనితీరును వివరించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అప్పసాని నరేంద్ర మాట్లాడుతూ మంచి లక్ష్యంతో ప్రజాసేవ చేయాలని తపనతో జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించినట్లు, అలాంటి మంచి వ్యక్తి పార్టీ తరపున తాను పోటీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

వలంటీర్లు రాజీనామా..

ప్రజాశక్తి-కావలి

రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్లు

పెన్షన్లు, రేషన్, పంపిణీ విధులకు వలంటీర్లను దూరం చేయడంలో తెరవెనుక టిడిపి ఉందని వృద్ధులు, వికలాంగులతో పాటు వలంటీర్లు తీవ్ర నిరసనను తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన సుమారు 123మంది వలంటీర్లు కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారిలో కొందరు గళమెత్తి టిడిపి కుతంత్రాలను ఎండగడుతున్నామన్నారు. రాజీనామా చేయడంలో తాము ఎలాంటి సంకోచాలకు గురవ్వలేదనీ మళ్లీ జగనన్న ప్రభుత్వం రావడం ఖాయమనీ అందరికీ మేలు జరుగుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

సూచనలు ఇస్తున్న ఎడిఎంహెచ్‌ఒ ఖాదర్‌వల్లీ

ఎండాకాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా గ్రామాలలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అడిషనల్ డిఎంహెచ్‌ఒ ఖాదర్‌వల్లీ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలు 10 గంటల తర్వాత బయట తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ శరీరంలో నీటి నిల్వలు పడిపోకుండా తరచూ నీటిని ఎక్కువ తీసుకోవాలని, బేల్దారి కార్మికులు, ఉపాధి హామీ పనులు చేసే కూలీలు, వ్యవసాయ కూలీలు, వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ గురైతే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం ఆశా దినోత్సవం సందర్భంగా ఆశా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. టిబి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లు దగ్ధం

- తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎండ వేడిని తట్టుకోలేక ఎండ వేడితో కరిగి విద్యుత్ తీగ తెగిపోయి కంప చెట్లు తగలబడిన సంఘటన మండలంలోని జి.కొత్తపల్లి బస్టాండ్ సెంటర్లో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. 11కె విద్యుత్ లైనుకు సంబంధించిన తీగ ప్రమాదవశాత్తు తెగిపోయింది. ఆ ధాటికి నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. దాంతో ఆ పరిధిలో ఉన్న కంపచెట్లు తగలబడి పోగా సమాచారం అందుకున్న ఉదయగిరి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఎండలు అధికంగా ఉన్నందున మధ్యాహ్నం సమయం అవడంతో జనసంచారం లేదు. అదే ఉదయం సాయంత్రం పూట అయి ఉంటే రాకపోకలు సాగిస్తూ ఉండేవారు. మధ్యాహ్నం సమయం అయినందున జనసంచారం లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. దాంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఎండలు ధాటికి విద్యుత్ తీగలు సైతం కరిగిపోయి తెగిపోతుండడం వల్ల చాలాచోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటే ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం లేదని స్థానికులు అభిప్రాయాన్ని వెల్లిబుచ్చారు.

'కావలి' అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకొని తీరుతానని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధిపై ప్రత్యేక దృష్టి పెట్టానని, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీనిచ్చారు. తన సొంత నిధులతో తానురూపొందించిన మేనిఫెస్టోను గెలిచిన వెంటనే అమలు చేస్తానన్నారు. కావాలి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్ నుంచి భాష్యం స్కూల్ వరకు పసుపులేటి సుధాకర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో నిస్వార్థంగా చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు, అభివృద్ధిని తాము మర్చిపోలేదని, కచ్చితంగా సుధాకర్ వెంటే ఉంటామని తెలిపారు. సుధాకర్ రూపొందించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని పలువురు స్థానికులు తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న కావ్యక్రిష్ణారెడ్డి

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 19వ వార్డులో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నవ రవిచంద్ర, వార్డు ఇన్‌ఛార్జి యేగూరి చంద్రశేఖర్, వార్డు నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడ బిడ్డకు నెలకి రూ.1500, 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆస్థి హక్కులో మహిళలకు వాటా ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. రేషన్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు మహిళామణుల పేరిట ఇచ్చింది తెలుగుదేశం పార్టీ కాదా అని ప్రశ్నించారు. డ్వాక్రా వ్యవస్థకు రూపకల్పన చేసి, మహిళా ఆర్థిక స్వావలంభన దిశగా దేశానికే మార్గదర్శనం చేసినది టిడిపియేనన్నారు. 19వ వార్డులో మంచినీటి సమస్య తీరుస్తానని, రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు తీరుస్తానని హామీనిచ్చారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో కలిసి కావ్య ప్రార్థనలు చేశారు. ఎంఎల్ఏగా గెలిచి తమ సమస్యలు తీర్చాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు.

రూ.4వేల పెన్షన్ ఇస్తాం..

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దనే నెలకు రూ.4వేల పెన్షన్ అందిస్తామని టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేలకోట్లు మార్చి 16 నుండి మార్చి 30 మధ్య 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు జగన్‌మోహన్ రెడ్డి దోచిపెట్టారని విమర్శించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్‌రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని, ఖజానాలో నిధులు లేకనే కదా అని ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధ ప్రాతిపదికన పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యం కాదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే పింఛన్‌దారులు వలంటీర్లు నష్టపోతున్నారన్నారు. పింఛన్ల సొమ్ము ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవన్నారు. అందుకే తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఎన్నికల కమిషన్ పైన నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, టిడిపిపైన దుష్ప్రచారం చేయిస్తున్నాడన్నారు. వలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు కారకుడయ్యాడన్నారు. వలంటీర్లను ప్రజా సేవకులుగా కాక తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగం పరిచినందునే ఎన్నికల కమిషన్ వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందన్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, సెర్ప్ సిఇఒ మురళీధర్‌రెడ్డి పింఛన్ల పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని టిడిపి తరపున డిమాండ్ చేస్తోందన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జనసేన కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని సోమశిల చెక్‌పోస్ట్, ఉప్పలపాడు హైవేలో మంగళవారం ఎఇ వివేక్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వంశీ, వెంకట్రావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు పునాదులు వేసుకుందాం..

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు భవిష్యత్తు అని లేకపోతే అనేక కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు మండల కేంద్రంలోని ఎస్‌వివిఎస్ కళ్యాణ మండపంలో వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాల ముఖ్య నాయకులు టిడిపి జనసైనికులు బిజెపి నాయకులతో పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వింజమూరు, కలిగిరి, కొండాపురం కన్వీనర్లు గొంగటి రఘునాథరెడ్డి, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మారెళ్ల ఓంకారం అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని, వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు, వ్యక్తిగతం వేరు అని వ్యక్తిగతాన్ని పార్టీకి రుద్దవద్దని తెలిపారు. చిన్నచిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదుగురి సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విభేదాల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన తనను, ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను నియోజకవర్గంలో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దానికి కావాల్సిన వనరులు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని అవసరమైన వారు వచ్చి తీసుకువెళ్లారన్నారు. ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చైతన్యం కలిగిన ఉదయగిరిలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం గెలవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్ అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, జనసేన జోన్ ఇన్‌ఛార్జి కే వెంకటేశ్వర్లు, బిజెపి కదిరి రంగారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.105/2022

కెనరా బ్యాంక్, మొగిలిచర్ల బ్రాంచ్,
R/by బ్రాంచ్ మేనేజర్, మొగిలిచర్ల. - వాది
Vs
కొప్పోలు చెంచురామయ్య - ప్రతివాది

నోటీసు

To,
కొప్పోలు చెంచురామయ్య, తండ్రి **సీతయ్య,**
R/o D.No.1-50, 1st వార్డు, తూర్పుపాలెం,
నేకునాంపేట గ్రామం, కొండాపురం మండలం,
SPSR నెల్లూరు జిల్లా-524201.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం కందుకూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **తేది 29-04-2024** న వాయిదా వేసి వున్నందున ఆ రోజు **ఉదయం గం|| 10-30 ని||లకు** స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున మీ కేసు తీర్మానించబడును.

ఇట్లు
బండారు లక్ష్మీ నారాయణ
బెజవాడ క్రిష్ణయ్య చౌదరి
వాది తరుపు అడ్వకేట్స్, కందుకూరు,
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కోర్టు కం 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA. No. 1972/2024,
I.A. No. 1973/2024,
I.A. No. 1974/2024 in
O.S. No. 53/2016

Between:
గొర్రెముచ్చు ఆనందం అండ్ అదర్స్
..పిటిషనర్స్/ వాదులు
మరియు
గొర్రెముచ్చు జీవరాజు అండ్ అదర్స్
..రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు
15 వ రెస్పాండెంట్/ప్రతివాది చిరునామా
గొర్రెముచ్చు కుమారి, W/o. బ్లెస్సి,
తడ గ్రామము, సూళ్ళూరు పేట మండలం,
యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

పై నంబరు దావాలో 15 వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకోనందున గౌరవ కోర్టువారు మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తము తేదీ : 12-04-2024కు వాయిదా వేసి మీకు నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావునా మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10.30 గం. లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేనియెడల పై కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ : 12-04-2024
// కోర్టు ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
జజ్జర రాజు
అడ్వకేట్ & ఎక్స్. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, 24-1-24,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ నెం. 9247444225

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.A No 372 / 2023
O.S No 8 / 2017

Bollu.Nagendrakumar
.... **Petitioner/Plaintiff**

V.S
1.Bollu.Subba Rao
2.Bollu.Venkataramanaiah
3.Bollu.Venkatakrishnaiah
4. Bollu.Nirmalamma (Died)
....**Respondents/ Defendants**
5. Bollu.Suneel
6.Bollu.Ashok ..**Respondents/Proposed defendants**

Notice to respondent/Proposed defendant No- 6

Bollu.Ashok, Son of Subba Rao, Baddevolu Village,Manubolu Mandal, SPSR Nellore Dist

Whereas the petitioner filed the petition before the court for set-aside the abatement order in filing the petition for impead you as defendant No 6 being a legal heir of deceased defendant No 4 by namely Bollu.Nirmalamma to prosecute the case on merits. As such you are hereby summoned to appear before this court on 19-4-2024 at 10-30 a.m either personally or through pleader and give answer any on behalf of you. If you are failed to attend before this Hon'ble court on the date specified above and the matter will be determined in your absence.

S.Gangi Reddy M.A,B.L
Advocate for the petitioner/plaintiff

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, GUDUR
I.A No 373 / 2023
O.S No 8 / 2017

Bollu.Nagendrakumar
....**Petitioner/Plaintiff**

V.S
1.Bollu.Subba Rao
2.Bollu.Venkataramanaiah
3.Bollu.Venkatakrishnaiah
4. Bollu.Nirmalamma (Died)
....**Respondents/ Defendants**
5. Bollu.Suneel
6.Bollu.Ashok
.....**Respondents/Proposed defendants**

Notice to respondent/Proposed defendant No- 6

Bollu.Ashok, Son of Subba Rao, Baddevolu Village,Manubolu Mandal, SPSR Nellore Dist

Whereas the petitioner filed the petition before the court for impead you as defendant No 6 ,being a legal heir of deceased defendant No 4 by namely Bollu.Nirmalamma to prosecute the case on merits. As such you are hereby summoned to appear before this court on 19-4-2024 at 10-30 a.m either personally or through pleader and give answer any on behalf of you. If you are failed to attend before this Hon'ble court on the date specified above and the matter will be determined in your absence.

S.Gangi Reddy M.A,B.L
Advocate for the petitioner/plaintiff

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయసాయిరెడ్డి, తదితరులు

వైసిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్: ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్‌లో ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి కేడర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మన ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపి విజయ సాయిరెడ్డి రానున్న ఎన్నికలకు సంబంధించి 2024 మేనిఫెస్టోను ఎంఎల్‌ఎ మేకపాటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 18 నెలల కాలంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని మేనిఫెస్టో ద్వారా తెలియచేస్తున్నామన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తితో పాటు నియోజకవర్గంలో సాగునీటి కాలువల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఎంపి విజయ సాయిరెడ్డి, ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి సమక్షంలో చేజర్ల మండలం తూర్పుకంభంపాడుకు చెందిన 70 కుటుంబాలు వైసిపిలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న 2024 ఎన్నికల్లో అందరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందా మన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో మంగళవారం నాగలవరం నుండి సుందరగిరి వారి కండ్రిగ, జక్కపల్లి గూడురు వరకు జరిగిన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సుందరగిరి వారి కండ్రిక గ్రామంలోకి ఎంఎల్‌ఎ రావడంతో ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: వైసిపి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పాములవారి పాలెం వైసిపి నేత వాకాటి మహేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు పాములవారిపాలెం గ్రామంలో వైసిపి నాయకులు వాకాటి మహేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జొన్నవాడ ఆలయ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి విచ్చేశారు. వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసుల రెడ్డి చొరవతో గ్రామంలో ఎక్కడ మంచి నీటి కొరత లేకుండా పోయిందన్నారు. ఎంఎల్‌ఏగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని, ఎంపిగా విజయసాయి రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నట్రంబాకం శ్రీని వాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి-వెంకటాచలం

అమరవీరుల దినోత్సవంలో భాగంగా విఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్రత, ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య జిఎం సుందరవల్లి విచ్చేసి మాట్లాడారు. మన ఓటు మనకోసం కాకుండా అందరి కోసం వేయాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మన తోటి వారిని రక్త సంబంధికులను మరి కుటుంబ సభ్యులను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం మంది రాజ్యాంగం వారికి కల్పించిన ఓటు హక్కును వినియోగిం చుకుంటూ ప్రజాస్వా మ్యాన్ని బతికిస్తున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి వారు 1951లో మొట్టమొదటిసారిగా ఓటు ద్వారా తమ పాలకులను ఎన్నుకునే గొప్ప భాగ్యాన్ని ప్రజలకు కల్పించారని తెలిపారు. ఈసారి జరుగు సార్వత్రిక

మాట్లాడుతున్న ఉపకుల పతి ఆచార్య జిఎం సుందరవల్లి

ఎన్నికల్లో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా జిల్లా యంత్రాంగానికి తమ సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. తదనంతరం తహశీల్దార్ పూర్ణ చంద్రరావు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునే ప్రక్రియను ఇవిఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించారు. ప్రతి ఒక్క ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థి, విద్యార్థులు ఆన్ లైన్‌లో తమ ఓటు వివరాలను ఎలా తెలుసుకోవాలో తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ సమన్యాయకర్త ఈ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ ఉదయ్ శంకర్, అల్లం గత ఎన్నికల్లో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు చేసిన సేవలను మననం చేసుకున్నారు. మొట్టమొదటి ఓటు దేశానికి అనేది అంశాన్ని గుర్తు చేశారు. సాయంత్రం వాలం టీర్లచే విశ్వవిద్యాలయ ప్రాంగణ ంలో రెండు గంటల శ్రమదాన కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వి సుబ్బారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు అందజేయాలని వినతి

ప్రజాశక్తి-వెంకటాచలం

: సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు చేర్పించాలని టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక ఎంపీడీఓ ముజీబున్నీసాను టీడీపీ, జనసేన నాయకులు కలిసి వెంటనే అవ్వ, తాతలకు, వితంతువులకు, వికలాంగులకు వారి ఇళ్ల వద్దకే పింఛన్లు చేర్చాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల ప్రోద్బలంతో వలంటీర్లు నేరుగా ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం చేస్తున్నా రన్నారు. వైసీపీ నేతల అత్యుత్సాహం వలంటీర్లను ఎన్నికల ప్రచారంలో భాగ్యస్వాములను చేయడం ద్వారానే కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియకు వలంటీర్లను దూరంగా ఉంచాలని నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు, డబ్బుగుంట సురేంద్ర, బత్తల రఘు రామయ్య, పఠాన్ ఖాయ్యూమ్ ఖాన్, మందల మణి యాదవ్, , తదితరులు పాల్గొన్నారు.

29వేల మందికి ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-జలదంకి

ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని, రెండున్నర సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో సంజీవని ఆరోగ్య రథం ప్రారంభించి 29వేల మందికి ఆరోగ్య సేవలు చేశామని, కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే ప్రజాసేవ చేస్తున్నానని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. ఉదయగిరి నియోజక వర్గంలో ముఖ్యంగా జలదంకి మండల ంలో ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానాన్ని మరువలేమన్నారు. మంగళవారం జలదంకి మండలంలోని

మాట్లాడుతున్న ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్

బ్రాహ్మణక్రాక లో బహిరంగ సభ నిర్వహించారు. తొమ్మిదవ మైలు నుంచి బ్రాహ్మణ కాక వరకు రోడ్ షో జరిగింది. బ్రాహ్మణక్రాకలో జరిగిన సమావేశంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, కావలి ఎంఎల్ఏగా కావ్య కష్ణారెడ్డిని, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కావలి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య కష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు వంటేరు వేణుగోపాల్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు చంచల బాబు యాదవ్, కూటమి నాయకులు సురేందర్ రెడ్డి, భరత్ కుమార్, కొట్టే వెంకటేశ్వర్లు, నిమ్మలపల్లి రామచైతన్య, ఒంటేరు జయచంద్రారెడ్డి, మధుమోహన్ రెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, తలపనేని మధుసూదన్ రావు, మెట్టుకూరు రామిరెడ్డి పలువురు నేతలు పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

నాయకులతో సమీక్ష

ప్రజాశక్తి-సీతారామపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ దిశగా వైసిపి విజయం సాధించాలని ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచించారు. వైసిపి అభ్యర్థుల విజయంపై చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజులతో దుత్తలూరు క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిల గెలుపునకు శాసక్తుల కష్టపడి వైసిపికి భారీ మెజార్టీ వచ్చే దిశగా నాయకులు పనిచేయాలని నేతలు సూచించారు. సీతారామపురం మండలంలో గతంలో కంటే భారీ మెజార్టీ వచ్చేలా పని చేయాలని మండల నేతలకు మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, దేవిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, యువ నాయకుడు పిడుగు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో నారాయణ

జోరుగా ఎన్నికల ప్రచారం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగరంలోని 39వ డివిజన్ మూలాపేట, అలంకార్ సెంటర్, చమ్మండివారితోట, తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రివర్యులు, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధే.. ప్రధాన అజెండాగా పనిచేస్తా నన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుం టున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు చంద్రబాబు నాయకత్వంలో అహర్నిశలు పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

సన్మానిస్తున్నజిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని

'పత్తిపాటి'కి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

ఐదవ అదనపు జిల్లా సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ సందర్భంగా లోక్ అదాలత్ భవనంలో మంగళవారం వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని పత్తిపాటి శ్రీనివాసుల సేవలను కొనియాడారు అందరూ ఆయనలా కష్టం పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు పాలన అధికారి ప్రసాద్ సెంట్రల్ మజారత్ నాగేశ్వరరావు, హానరబుల్ ప్రెసిడెంట్ కె.నరసింహారావు, ప్రెసిడెంట్ వై.సురేష్ బాబు, జనరల్ సెక్రటరీ నారాయణరెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంబి శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే దీపక్, జాయింట్ సెక్రటరీ, తదితర న్యాయశాఖ ఉద్యోగులందరూ పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.

పెన్షన్ ఇంటింటికి అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

అవ్వా తాతలకు, వికలాంగులకు ఇంటి వద్దనే పెన్షన్ అందించి వారికి తోడుగా నిలవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డి.రాజా నాయుడు, జెన్ని రమణయ్యలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్‌కు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్ ఇంటింటికే పంపిణీ చేయాలని మంగళవారం వినతి ప త్రం అందజేశారు. ఎన్నికల కోడ్

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుంచి వలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారన్నారు. ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని, రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్ధిదారులకు పెన్షన్ ఇళ్ల వద్దనే అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దెపూడి నరసింహగిరి, చేజర్ల మహేష్, భీమినేని మురహరి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు మన్నెం పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, కంటే సాయిబాబా, టిడిపి నాయకులు షంషుద్దీన్, బూడిద పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.